ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

మంగళవారం 08-07-2025 పేజీలు : 12



వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో జిల్లా వ్యవసాయ శాఖకు అనుబంధంగా ఆత్మ ఏర్పాటు చేశారు. ఒక విధంగా వ్యవసాయ శాఖలో ఆత్మ అంతర్భాగం. వ్యవసాయ శాఖ సిబ్బంది పంటల సాగు, విస్తీర్ణం, సస్య రక్షణ చర్యలు, పంటల సర్వే, పంట మార్పిడీపై అవగాహన కల్పించడం తదితర కార్యక్రమాలను పర్యవేక్షిస్తే..

ఆత్మ వ్యవసాయరంగంలో చోటు చేసుకుంటున్న ఆధునిక మార్పులను రైతులకు ఎప్పటికప్పుడు తెలియచెప్పడం ఆత్మ పని. 2006లో ప్రారంభమైన ఈ పథకం కింద కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా వ్యవసాయాధికారి కన్వీనర్‌గా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. డివిజన్‌స్థాయిలో ఈ కమిటీలు ఉండేవి. అధికారులు వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి రైతులకు సాగుపై అవగాహన కల్పించేవారు. పశు సంవర్ధక శాఖ, ఉద్యాన, మత్స్యశాఖల్లో సాంకేతికంగా వచ్చే అనేక మార్పులకు సంబంధించిన అంశాలు అధికారులు వివరించేవారు. ప్రస్తుతం ఇవేం జరగడం లేదు. ఇప్పుడు కమిటీలు కూడా ఏమీ లేవు. దీనికి ఇది వరకు చైర్మన్ కూడా ఉండేవారు. ఇప్పుడు ఎవరూ లేరు. దీంతో ఈ పథకం ఉందన్న విషయం చాలా మంది రైతులకు తెలియని పరిస్థితి. కార్యాలయం ఎక్కడ ఉంది? దానిలో ఎంత మంది పని చేస్తారు? వారి ద్వారా రైతులకు ఎలాంటి ప్రయోజనం కలుగుతుంది? అనే అంశాలపై చాలా మంది రైతులకు ఇప్పటివరకు అవగాహన లేదు.

మూడేళ్ల కిందట ఆత్మ చురుకుగానే పని చేసేంది. ఆ తర్వాత దాని కార్యక్రమాలు అటకెక్కాయి. జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలోనే ఒక మూల ఆత్మ పడి ఉంటోంది. ఇది వరకు బోర్డులైన ఉండేవి. ఇప్పుడు అవి కూడా లేవు.




# ఆత్మ ఘోష!

- మూలనపడిన వ్యవసాయ సాంకేతిక పథకం
- మూడేళ్లుగా నిధులు రాక నీరసం
- ఇతర విధుల్లోకి ఆత్మసిబ్బంది..
- నీరుగారుతున్న పథకం లక్ష్యం

వరంగల్ మార్చి 26: రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) నిధులు లేక నీరిసించిపోతోంది. ఎలాంటి కార్యక్రమాలు లేక నామావశిష్టంగా మారిపోయింది. పట్టించుకునేవారు లేక ఘోషిస్తోంది. ఆత్మ ఆధ్వర్యంలో రైతులను చైతన్యవంతం చేసేందుకు సదస్సులు, ప్రదర్శనలు ఏర్పాటు చేయాల్సి ఉన్నా, ఆ దిశగా ఎలాంటి కృషి జరగడం లేదు. యంత్రాలు కొనుగోలు చేసినప్పటికీ వాటిపై అవగాహన కల్పించేవారే లేరు. వరి, పత్తి, కందులు, పెసర, శనగ తదితర పంటలతో పాటు మామిడి, జామ, దానిమ్మ తోటలను పెంచుతున్నవారికి సూచనలు, సలహాలు ఇవ్వడానికి ఆత్మసంస్థను ఏర్పాటు చేశారు. కానీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆత్మ ఏర్పాటు లక్ష్యం నీరుగారిపోతోంది.



11 లో..

- కాంగ్రెస్ పార్టీ అన్యాయాలే.. బిఆర్ఎస్ పార్టీ కి ప్రచారహస్త్రాలు...
- కాంగ్రెస్ పార్టీపై ప్రజల ఆక్రోశాన్ని ఎన్నికల్లో చూపెట్టాలి..
- తూరకల సోమారం ఎంపీటీసీ ఎన్నికల ఇంచార్జ్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు

## స్థానిక సంస్థల్లో గులాబీ జెండా ఎగురేస్తాం

## ఏదైనా ప్రాణహాని జరిగితేనే మా గ్రామాన్ని పట్టించుకుంటారా

- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నిత్యం భయబ్రాంతులకు గురవుతూ జీవిస్తున్న గ్రామస్తులు



10 లో..

## మంత్రి వివేక్ ను కలిసిన బీసీ సంఘం నేత

**-పంతకాని శ్రీనివాస్**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 7 (ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర మైనింగ్ మరియు కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని హైదరాబాదులోని ఆయన నివాసంలో సోమవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకానీ శ్రీనివాస్ నేత వివేక్ వెంకటస్వామి మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివేక్ వెంకటస్వామి మైనింగ్ కార్మిక ఉపాధి కల్పన శాఖకు మంత్రిగా ఉన్నందున వెనుకబడిన ప్రాంతాలైన మహాదేవపూర్, కాటారం, పలిమెల, మహా ముత్తారం, మల్హార్ మండలాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలని మంత్రి కి విన్నవించగా స్పందించిన మంత్రి అధికారులతో మాట్లాడి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంత కానీ శ్రీనివాస్ నేత ఒక ప్రకటనలో తెలిపారు.



## స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు మరువలేనివి

**-టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి**

**రాయపర్తి జులై 7 ప్రజా జ్యోతి:**స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు వెలకట్ట లేనివని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి అన్నారు సోమవారం రాయపర్తి మండలంలోని దర్యా తండాలో స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు ఘన నివాళు లర్పించారు. స్వతంత్ర సమరయోధులకు ఘన నివాళి అర్పించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డిరాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లి దరియా తండాలో స్వతంత్ర సమరయోధులు భూక్య సింగ్యా నాయక్ మరియు సావిత్రమ్మ రెండో వర్ధంతి కార్యక్రమం వారి కుటుంబ సభ్యుల సమక్షంలో సోమవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని, ఇవిగ్రహాలపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో పోరాడిన వీరయోధుల త్యాగాలు మరవలేనివి. భూక్య సింగ్యా నాయక్ మరియు సావిత్రమ్మ ప్రజల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఉద్యమకారులు. ఈ తరం యువతవారుచూపినత్యాగాలనుస్మరించుకొనిదేశభక్తినిఅలవరచుకోవాలి" అని సూచించారు. కార్యక్రమంలో పలువురు గిరిజన పెద్దలు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. సభ అనంతరం సమరయోధుల జీవిత చరిత్రపై ప్రత్యేకంగా వెలుగులు వేసే కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. గ్రామస్తులు ఈ సందర్భంగా తమ కుటుంబ పెద్దల త్యాగాన్ని గుర్తుచేసుకోవడమే కాకుండా, ఆ త్యాగాలకు మరింత గౌరవం కలిగించేలా ఈ రోజు చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్వహించారు.



## కొత్తకొండ వీరన్న ఆభరణాల లెక్కింపు పూర్తి

**భీమదేవరపల్లి, జూలై 7 (ప్రజా జ్యోతి):** గత రెండు రోజులుగా తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ ఆభరణాలు లెక్కింపు ప్రారంభించినట్లు కార్యనిర్వహణాధికారి పి కిషన్ రావు తెలిపారు. శ్రీ వీర భద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ నందు జ్యువలరీ వెరిఫికేషన్ అధికారి అంజనా దేవి, వరంగల్ జిల్లా సహాయ కమిషనర్ రాముల సునీత, ఇన్స్పెక్టర్ అనిల్, పూర్వపు కార్యనిర్వహణాధికారులు సులోచన, రజనీకుమారి, వెంకన్న, మారుతి ల సమక్షంలో బ్యాంకు లాకర్లు తెరిచి దేవాలయంలో స్వామివారు అమ్మవారు వద్ద గల వివిధ బంగారు వెండి ఆభరణాలను లెక్కించగా మిశ్రమ బంగారం 824 గ్రాముల 160 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి 140 కిలోల 605 గ్రాముల 200 మిల్లీ గ్రాములు వచ్చినట్లు ఈవో కిషన్ రావు తెలిపారు. అదేవిధంగా ఈనెల 9 బుధవారం స్వామి వారి హుండీ లెక్కింపు కలదని ఉత్సావంతులు లెక్కింపులో పాల్గొనాలని ఈవో తెలిపారు.



# కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

**- 9న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి...**

**- సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న, బెస్త సంపూర్ణ,**

**మరిపెడ,జూలై07(ప్రజాజ్యోతి):**
కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకొచ్చిన నేపథ్యంలో దానిని నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలంటూ అఖిలభారత కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు జులై 9న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను నిరసన ర్యాలీలను కార్మికులు, ఉద్యోగ కార్మిక సంఘాలు,జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి దుండి వీరన్న,అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)మండల అధ్యక్షురాలు బెస్త సంపూర్ణపిలుపునిచ్చారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో జరిగిన జండ్లపాడు సమావేశంలో దుండి వీరన్న, బెస్త సంపూర్ణ,పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం భారత ప్రజాస్వామ్యం లో కార్మికులకు కల్పించిన హక్కులను లేకుండా కాలరాస్తుందని వారు కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. గతంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ పేరుతో నూతన చట్టం తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా కార్మికులకు పోరాడే హక్కు సమ్మె చేసే హక్కు మాట్లాడే హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 8 గంటల పని దినాల నుండి 12 గంటల వరకు పెంచిందని దీంతో కార్మికుల శ్రమను దోచుకుని కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందని ఆరోపించారు. కార్మికుల ఐక్యతను కోల్పోయే విధంగా కార్మిక సంఘాలపై తప్పుడు అభిప్రాయాలను మోపుతూ కార్మిక సంఘాల పోరాటాలకు విలువ లేకుండా కేంద్ర ప్రభుత్వం



పూనుకుందని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సిఐటియు భావించిందని పేర్కొన్నారు. దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాల ఐక్యతతో కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే విధంగా జులై 9న సార్వత్రిక సమ్మెకు సైరన్ మోగిందని ఈ సమ్మెలో ప్రతి కార్మికుడు ప్రతి ఉద్యోగి ప్రతి శ్రామికుడు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. అసంఘటిత రంగ కార్మికులుగా అమాలీలు ఎన్నో ఏళ్ల నుండి పనిచేస్తున్న వారికి నేటి వరకు సరైన గుర్తింపు లేదని ప్రభుత్వాలు కార్మికుల పేరుతో బడ్జెట్ కేటాయించి ఆ బడ్జెట్ ను కార్మికులకు దక్కకుండా నిధులు దారిమలిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు ఐక్యంగా ప్రతిఘటించాలని కోరారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య, సిఐటియు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకురాలు కె విజయలక్ష్మి, సిఐటియు నాయకులు నందిపాటి వెంకన్న, భవన నిర్మాణ కార్మికులు కామిండ్ల వెంకన్న, బల్లెం పాపయ్య,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎర్ర వెంకన్న,తదితరులు ఉన్నారు.

# పనిగంటల పెంపు జీవోను విరమించుకోవాలి

**-కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**

**తొర్రూరు, జులై 7 ( ప్రజా జ్యోతి ):**
తెలంగాణ రాష్ట్రంలో పనిగంటల పరిమితిని 8 గంటల నుండి 10 గంటలకు పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని, ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు గాంధీ విగ్రహం నుండి బస్టాండ్ గెస్ట్ హౌస్ వరకు ఈ బైక్ ర్యాలీ ముగించారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటియుసి, టియుసిఐ స్ఫూర్తి భవన నిర్మాణ సంఘంల నాయకులు ఓమ బిక్షపతి, కొత్తపల్లి రవి, బొల్లం అశోక్ , ఆంజనేయులు మాట్లాడుతూ జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల శ్రమను కారు చౌకగా మరింత దోపిడీ చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిగంటలను పెంచిందని విమర్శించారు. కార్మిక వర్గం లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడుతున్న సమయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వ బాటలోనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నడవడం కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర పాలకుల ఆలోచన ధోరణి తేటతెల్లమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక ఉత్తర్వులను రద్దు చేయాలని లేకపోతే కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. జూలై 9న జరిగే



సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని కార్మికవర్గం పెద్దఎత్తున కదిలి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జులై 9 న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ప్రధాన రహదారుల గుండా భారీ ర్యాలీ జరుగుతుందని ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు శ్రీరాం పుల్లయ్య , జమ్ముల శ్రీను, బందు మహేందర్, సోమ నర్సయ్య,లక్ష్మణ్, రామస్వామి, మురళి ,కిరణ్ ,వెంకన్న ,సైదులు ,యాకయ్య, మల్లయ్య, వీరన్న, వెంకటేశ్వర్లు ,యాకయ్య ,వెంకటరెడ్డి ,సారయ్య నాగరాజు ,శ్యామ్, స్వామి , రామచంద్రు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# అంతిమ యాత్రలో పాల్గొన్న గుర్రపు నాగరాజు గౌడ్

**టేకుమట్ల జులై 07 ప్రజాజ్యోతి న్యూస్ :** మండలంలోని కుందనపల్లి గ్రామానికి చెందిన బీజేవైఎం మండల నాయకులు పంజాల కుమార్ గౌడ్ వారి తల్లి పంజాల బక్కమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారీ కుటుంబ సభ్యులను ఓదార్చి అంతిమ యాత్రలో పాల్గొన్న టేకుమట్ల మండల బీజేపీ అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్



వారివెంట మాజీ మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్,మండల నాయకులు కుందనపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు సుంకర రామ్మోహన్ రావు,దొమ్మటి రవీందర్ గౌడ్,మాజీ సర్పంచ్ పొన్నం చంద్రయ్య గౌడ్,దేశెట్టి లక్ష్మయ్య,మహేందర్, రవీందర్,తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం

**ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ జిల్లా ధర్మయ్య మాదిగ**

**పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవ వేడుక లు**

**రాయపర్తి జులై 7 ప్రజా జ్యోతిః** రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నేతలు.రాయపర్తి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల కో- ఇన్చార్జ్ వశపాక కుమార్ మాదిగ అధ్యక్షతన సోమవారం ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి మరియు విహెచ్పిఎస్ నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ జిల్లా ధర్మయ్య మాదిగ జండావిష్కరణ చేసి మాట్లాడుతూ ఏడో తారీఖు జులై 7న 1994 ప్రకాశం జిల్లా ఈదుమూడి అనే గ్రామంలో 20 మందితో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడిన మాదిగ దండోరా ఉద్యమం ప్రారంభమై అంచలంచలుగా ఎదిగి ఈ రెండు తెలుగు రాష్ట్రాలలోఅనేకమంది పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించి ఈ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రశంసలు పొంది దేశంలోనే అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డు అందుకున్న మందకృష్ణ మాదిగ ఈ స్థాయికి ఎదిగిన ఆత్మగౌరవ



జెండా ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారా మందకృష్ణ మాదిగ అన్నగారి నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలోదళిత రత్న అవార్డు గ్రహీత గబ్బెట బాబు మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఐత అనిల్, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గారే నరేష్, కో- కన్వీనర్ పీరని రాజు, ఐత కుమార్, మండల నాయకులు కుమార్, గారే కర్ణాకర్, ఐత భాస్కర్, కుమార్, బచ్చలి యాకయ్య, లింగాల దిలీప్, ఐత చందు, జేరిపోతుల ప్రవీణ్, జేరిపోతుల పరుశరాం, దర్గయ్య, ఐత కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- రక్తదాన కార్యక్రమం నిర్వహించి రోగులకు పండ్లు పంపిణీ చేసిన సంఘ నాయకులు**

**మరిపెడ,జూలై07(ప్రజాజ్యోతి)ః** మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ఎదుట ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరువురు ఆధ్వర్యంలో ఆ సంఘం 31వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ బర్త్డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు జనక స్వామి జెండాను ఆవిష్కరించారు.అనంతరం మందకృష్ణ మాదిగ బర్త్ డే కేకును కట్ చేసి శ్రేణులకు మిఠాయిలు పంచారు. అనంతరం ఆ సంఘం సీనియర్ నాయకులు వంగూరి బాబు,ఇరుగు రవి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ సాధించి సామాజిక ఉద్యమాల ద్వారా సకల జనులకు మేలు చేశాడని



కొనియాడారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగులు,వితంతువులు గుండెజబ్బు పిల్లలకు కోసం పాటుపడ్డాడు అన్నారు.సమాజానికి అండగా ఉండడంతోపాటు సేవ చేయడం ద్వారానే నేడు ఎస్సీ వర్గీకరణ అమలుకు సహకారమైందన్నారు. అనంతరం మరిపెడ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించి రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బంక సుధాకర్,ఐనాల వెంకన్న,మాతంగి వినయ్,తప్పెట్ల సురేష్,జినక స్వామి,విజయ్,ప్రమోద్, వెంకన్న,భాష్పాంగ్ రవికాంత్, హనుమకొండ రంగన్న,భిక్షం,పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ ను గిరిజనులు ఆదర్శంగా తీసుకోవాలి

**-మండలానికో సేవాలాల్ భవన ఏర్పాటుకు కృషి-టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**

**తొర్రూరు, జులై 7 ( ప్రజా జ్యోతి )ః** బంజారా జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నతుడు సంత్ సేవాలాల్ మహారాజ్ ను గిరిజనులు ఆదర్శంగా తీసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు,కాంగ్రెస్పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.మండలంలోని వెలికట్ట శివారు పెద్దమంగ్య తండాలో సోమవారం సంత్ సేవాలాల్ మహారాజ్, మేరామా యాడి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు.గిరిజనుల్లోని సాధు గురువు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.స్థానికులతో కలిసి ఝాన్సీ రెడ్డి పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ అడవి బిడ్డల ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం,సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడేందుకు సేవాలాల్ మహారాజ్ జీవితాంతం పోరాటం సాగించారని గుర్తు చేశారు.అందరూ సరైన మార్గంలో నడవాలని, మహిళలను గౌరవిస్తూ దురలవాట్లకు దూరంగా ఉండే జాతిని స్థాపించేందుకు పాటుపడిన సేవాలాల్ మహారాజ్ ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు.గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.ఈ వేడుకలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసి గిరిజనులపై ప్రేమ,అభిమానాన్ని చాటుకుంటుందని వెల్లడించారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో సేవాలాల్



భవనంఏర్పాటుకు కృషి చేస్తామని ప్రకటించారు.నీతి,నిజాయితీకి బంజారాలుతార్కాణమని,బంజారా సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, మంగళపల్లి రామచంద్రయ్య,పేరటి యాకూబ్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,మహిళ మండల నాయకురాలు మాలోతు సునీత రాజేందర్,కాంగ్రెస్ నాయకులు జాటోత్ రాంలాల్ నాయక్,జాటోత్ సంతోష్ నాయక్,జాటోత్ శీను నాయక్, జె.మొగిలి నాయక్, జె.లచ్చిరాం,జాటోత్ అమల, రాధిక, మాలోత్ శంకర్, కిషన్,నారాయణ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రఘునాథపల్లి, జులై 7( ప్రజాజ్యోతి)ః**రఘునాథ పల్లి మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సుంచు సురేందర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవన్నీ పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంనికి ముఖ్య



అతిథులుగా వెల్ది మాజీ సర్పంచ్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొయ్యడ మల్లేష్ మాదిగ హాజరై జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మల్లేష్ మాదిగ మాట్లాడుతుసామాజిక ఆర్థిక రాజకీయ అసమానతల లేని నూతన సమాజ నిర్మాణం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని అన్నారు.మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగుల వృద్ధులు వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగింది.గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్ల రేషన్ కార్డు ప్రజలకు 6 కిలోల బియ్యం పెంపు మొదలగు ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని అన్నారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని , అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమలని అని అన్నారు.కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు.మాదిగల కోసం ముప్పై ఏళ్లుగా జరిగిన రాజీలేని పోరాటం విజయవంతమై తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమే అని అన్నారు .దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ లక్ష్యం సాధించే వరకు ఏ ఉద్యమం నిలబడలేకపోయాయి కాని ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు.కనుక సమాజానికి కృతజ్ఞతగా భవిష్యత్ ఉద్యమ కార్యాచణతో ముందుకు సాగుతామని అన్నారు . ఈ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి తాళ్లపల్లి ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మచ్చ అబ్బయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిహెచ్పిఎస్ తలపెల్లి కుమార్, ముత్యాల, ఎంఎస్పి జిల్లా నాయకులు రంగు శ్రీనివాసు, బిసి నాయకులు సందీప్ రెడ్డి, ఎమ్మెస్పీ నాయకురాలు మడికంటి రేణుక, ఎమ్మార్పీఎస్ నాయకులు మండల ఉపాధ్యక్షులు ఆరూరి దయాకరు, ప్రణయ్, బాలాజీ పేట గ్రామ అధ్యక్షులు చాట్ల మహేందర్, గడ్డం రామ్,నరసయ్య, నర్సింగారావు తదితరులు పాల్గొన్నారు.

# బోర్లు వేసిన ప్రజా సేవకుడు బండి సంజయ్ కుమార్

**కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

**భీమదేవరపల్లి ,జూలై 7 (ప్రజా జ్యోతి):**భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కొత్తపల్లి , ముల్కనూర్ గ్రామం లో బోర్లు ప్రారంభించారు. భీమదేవరపల్లి



మండలం మెట్ట ప్రాంతం కావడం వలన నీటి కొరత తెలుసుకున్న కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ మంజూరు చేశారు. ఈ సందర్భంగామోదీ 11 సంవత్సరాల పాలనలో భాగంగా 11 మొక్కలు నాటినారు. ముల్కనూరులో గల బోరుబావిని గ్రామపంచాయతీ నల్ల కనెక్షన్స్ అందించారు.దీనికి సహకరించిన ముల్కునూర్ గ్రామపంచాయతీకి ధన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, దుర్గా సింగ్, చిదురాల రమేష్,జిల్లా నాయకులు ఊస కోయిల కిషన్, దొంగల వేణు, పోడేటి బిక్షపతి,మ్యకల రాజు, సిద్ధమల్ల రమేష్, దొంగల రాణా ప్రతాప్,మహిళా మోర్చా నాయకురాళ్లు అంబిర్ కవిత, గిరబోయిన అరుణ, లక్కిరెడ్డి మల్లారెడ్డి, బొజ్జపురి పృథ్వీరాజ్, బైరి సదానందం,అలుగు భాస్కర్, గుంటి ప్రవీణ్తదితరులు పాల్గొన్నారూ .

# మాదిగల అభివృద్ధికి నిరంతరం పోరాటం చేస్తా..!

**-తిమ్మాపురం గ్రామంలో ఏమార్పిఎస్ జెండాను ఆవిష్కరించిన గ్రామ అధ్యక్షుడు కోల్కనూరి ప్రశాంత్ మాదిగ**







**సంగెం,జూలై07(ప్రజాజ్యోతి):** ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జి మాసాని గోపాల్ అన్నారు.సోమవారం రోజున మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఏమార్పిఎస్ జెండాను గ్రామ అధ్యక్షుడు కోల్కనూరి ప్రశాంత్ మాదిగ తో కలిసి ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మాసాని గోపాల్ మాట్లాడుతూ..గతంలో కులంపేరు చెప్పుకునేందుకే సిగ్గుపడే మా మాదిగ జాతి నేడు పేరు పక్కన కులం పేరు పెట్టుకునే స్థాయికి సగర్వంగా ఎదిగిందని అన్నారు.78 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో 30 ఏండ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని,ఈ 30 ఏండ్ల కాలంలో దండోరా జెండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏమార్పిఎస్ మండల అధ్యక్షులు దామేరా కిషోర్,మండల ప్రధాన కార్యదర్శి కోడూరి రాజు,ఏమార్పిఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి కోల్కనూరి యాకయ్య,ఉపాధ్యక్షులుకోల్కనూరిమధు,రాకేష్,కోశాధికారిప్రదీప్ ,కార్యదర్శిప్రేమ్‌కుమార్,నాయకులుకోల్కనూరికట్టయ్య,పోషాలు, సాయిలు,రవి,రాజు,శంకర్,మహేష్,బాబు,రాజు,కాగితాల రమేష్,పాస్టర్‌చంద్రశేఖర్,భాష,తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 7 ( ప్రజాజ్యోతి):** ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో రెవెన్యూ, టిఎస్ఎండిసి, ఇరిగేషన్, పోలీస్, రవాణా, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, భూగర్భ జల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఉచిత ఇసుక రవాణాలో అక్రమాలకు తావు లేకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలోని ఇసుక రీచ్ లను గుర్తించి జియో ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న లబ్ధిదారులకు ఇసుకను అందించేందుకు రవాణా జరిగే కిలోమీటర్ల దూరాన్ని బట్టి రవాణా ఛార్జీలను నిర్ణయించాలని



తెలిపారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఇసుక రీచ్ ల అనుమతుల కోసం నివేదికలు అందించాలని అ ది, కా ం ల క ం సూచించారు. అనంతరం మన ఇసుక వాహనం మొబైల్ యాప్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను అధికారులతో కలిసి పరిశీలించి మన ఇసుక వాహనం అనే మొబైల్ యాప్ తీసుకురావడం వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, టి ఎస్ ఎం ఐ డి సి, ఇరిగేషన్ పోలీస్, రవాణా, పంచాయతీరాజ్, భూగర్భ జల శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలి

**- ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు అశోక్**

**వెంకటాపురం,జులై07 (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల పెండింగ్ ఫీజు రియంబర్స్,స్కాలర్షిప్ లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ)వెంకటాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆర్.ఐ మల్లయ్య కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సోడి అశోక్ మాట్లాడుతూ..గత ఆరు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు,ఫీజు రియంబర్స్మెంట్ నిధులువిడుదల చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు,ప్రైవేటు యాజమాన్యాలు,తీవ్ర ఇబ్బందులు ఏదుర్కోంటున్నారు.వడ్డీలకు తెచ్చి మేం విద్యాసంస్థలను నడపలేమని పరీక్షలు బాయ్ కాట్ చేశారు.ఇంకోపక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతంగా వసూళ్లు చేస్తున్నారు.అయినా ప్రభుత్వం స్పందించడం లేదు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు



ఫీజు రీయంబర్స్ మెంట్స్ పథకం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపోందించి బకాయిలు ఇస్తామని చెప్పిందని,అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో 13లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కోన్ని కళాశాలలు విద్యార్థుల ముక్కు పిండి మరి ఫీజులు వసూళ్లు చేస్తున్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని కోరారు.లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగింపు ఉద్యమం ఉదృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

**-రూ.30,500 ఆర్థిక సహాయాన్ని జున్న రమేష్ కుటుంబానికి అందజేసిన "1999 ఎస్సెస్సి మిత్ర బృందం"**

**సంగెం,జూలై07(ప్రజాజ్యోతి):** మండలంలోని కుంటపల్లి గ్రామానికి చెందిన జున్న రమేష్ యాదవ్ క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన విషయం తెలిసిందే కాగా సోమవారం రోజున జడ్పీహెచ్ఎస్ సంగెం పాఠశాల పదవ తరగతి 1999 ఎస్ఎస్ బ్యాచ్ స్నేహితులు 30,500/- రూపాయల ఆర్థిక సహాయాన్ని



కుమారుడు యోగి,కూతురు కావ్యశ్రీ లకు అందజేశారు.ఈ సందర్భంగా స్నేహితుడు జున్ను రమేష్ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో 1999 బ్యాచ్ మిత్ర బృందం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

**కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం**

**పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి**

**బయ్యారం, జులై 7 ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఈ నెల 4వ,తేదిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు, బయ్యారం చెరువుకు సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బయ్యారం మండల తాహశీల్దార్ కార్యాలయం



ఎదుట ధర్నా నిర్వహించారు. దీనిపై సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి రైతులతో కలిసి బయ్యారం బస్టాండ్ సెంటర్ లో రాస్తారోకో నిర్వహించి,బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ టి ఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తుందనే నమ్మకంతో 2014 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీలో చేరామని చేరిన తర్వాత నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు నుండి రోల్లపాడు ద్వారా నీటిని బయ్యారం చెరువు రిజర్వాయర్ గా చేసి ఈ ప్రాంత అభివృద్ధి చేస్తామంటే మోసపోయి పార్టీలో కొనసాగామని అన్నారు. హరిప్రియ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సీతారామ ప్రాజెక్టు నుండి డి.పి.ఆర్ తెచ్చామని అబద్ధం చెబుతూ ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని 3200 కోట్ల నిధులు,డి.పి.ఆర్ చేసి నీళ్లు తెస్తామంటే మీమేమైనా, రైతులు అడ్డగించామా అని ప్రశ్నించారు. కొంత మంది ఈ ప్రాంతంలోని కొన్ని పార్టీలు స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలను మోసగించేందుకు బయ్యారం చెరువును వాడుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే బయ్యారం చెరువుకి నీటిని తరలించి,ఈ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకువెళ్లి సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో దేవాదుల ప్రాజెక్టు నీళ్లను బయ్యారం చెరువుకు తీసుకువచ్చేందుకు అనేక మార్లు పాకాల, కొత్తగూడ, గంగారం మండలాల పరిసర ప్రాంతాలలో పర్యటించామని అక్కడికి నీటిని తరలించి పందిపంపుల వాగులోనికి ఆ నీటిని విదిలిస్తే గ్రావిటీ ద్వారా బయ్యారం చెరుకు అందడం ద్వారా రెండు పంటలకు రైతులకు చేరువ అవుతుందని తాపత్రయ పడుతున్నామని దీనిని విస్మరించి రాజకీయ లబ్ధి పొందేందుకు బిఆర్ఎస్ పార్టీ అబద్ధ ప్రచారం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ,సింగిల్ విండో డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి ,జూలకంటి సీతారాం రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, కాసనబోయిన శ్రీనివాస్ , తెల్లం భిక్షం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గూగులోతు కిషన్ నాయక్, భూక్య రవి నాయక్ , రాము నాయక్, కొండపల్లి లక్ష్మి, బరిగెల ఉపేందర్, సుధాకర్ రెడ్డి, తమ్మిశెట్టివెంకటపతి, బానోత్ మోహన్, మంద నాగరాజు, రాసమల్ల నాగేశ్వరరావు, పోతుగంటి సుమన్, పగడాల శీను,చెరుకుపల్లి నరసయ్య, నాగమణి, రమణ, మాజీ ఎంపీటీసీలు సర్పంచులు వార్డు మెంబర్లు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంటరాని జాతికి ఆత్మ గౌరవం నేర్పిన నేత

**ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త - వృద్ధులు,వితంతువు,వికలాంగుల పెన్షన్ ప్రదాత.**

**పేదలకు కడుపునిండా భోజనం అందాలంటే రేషన్ బియ్యం వాట పెంచాలని కొట్లాడిన నేత.**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.**

**ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అంబాల రవీందర్ మాదిగ.**



**ఎల్కతుర్తి జులై 7 (ప్రజా జ్యోతి):** పేదవాడికి కడుపునిండా భోజనం అందాలంటే రేషన్ కార్డు ద్వారా ఒక్కొక్కరికి 15 కిలోల నాణ్యమైన బియ్యం అందజేయాలని కొట్లాడిన నేత మందకృష్ణ మాదిగని కొని ఆడినారు ఎమ్మార్పీఎస్సోమవారం రోజున ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 31 వసంతంలోకి చేరుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి చింతలపల్లి గోపాల్ పూర్ వల్లభపూర్ తదితర గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ జరగగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మండల కోఆర్డినేటర్ అంబాల రవీందర్ మాదిగ హాజరై జెండా ఆవిష్కరణలు చేశారు ఈ సందర్భంగా అంబాల రవీందర్ మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాల ఏబిసిడి వర్గీకరణ పోరాట ఫలితంగా వర్గీకరణ సాధించుకున్న సంవత్సరముగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుపుకోవడం జరుగుతుంది అని అన్నారు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ పోరాటంతో పాటు రాష్ట్రంలో అనేక సామాజిక ఉద్యమాలకు శ్రీకారం చుట్టి పోరాటా అనంతరం ఫలితాలు కూడా సబండ వర్గాలకు అందించిన జెండా ఎమ్మార్పీఎస్ జెండా అని తెలిపారు ప్రతి నిరుపేద కుటుంబం కార్పోరేట్ స్థాయిలో వైద్యం చేసుకుంటున్నారు అంటే ఎమ్మార్పీఎస్ నడిపిన గుండె జబ్బుల పోరాట ఫలితంగా అవతరించిదే ఆరోగ్యశ్రీ పథకమని పేర్కొన్నారు రాష్ట్రంలో వికలాంగులను చిన్న చూపు చూస్తున్న సమాజంలో వారికి ఆత్మగౌరవంగా వారి కుటుంబాలకు వికలాంగులు భారం కాకుండా వారితోపాటు వితంతువులు వృద్ధులకు పెన్షన్ ఉద్యమం నడిపి నేడు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ పెంపుకు కారణం ఎమ్మార్పీఎస్ జెండా అని అన్నారు రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు ఏడ అన్యాయం జరిగిన వారి తరపున కలబడి నిలబడి పోరుచేసి న్యాయం జరిగే దాకా అండగా ఉంది ఎమ్మార్పీఎస్ జెండాని తెలిపారు అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60 జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీ ఎస్ మండల కోఆర్డినేటర్ అంబాల రవీందర్ మాదిగ తో పాటుగా మండల సీనియర్ నాయకులు మేకల రవీందర్ మాదిగ అంబాల సంపత్ మాదిగ మండల కో ఇన్చార్జి (మండల ప్రధాన కార్యదర్శి) అడ్డూరి అనిల్ మాదిగ మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ మండల ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు గొల్లమండల చరణ్ మాదిగ అడ్డూరి నవీన్ మాదిగ మాజీ సర్పంచ్ అడ్డూరి కొమురయ్య, హింగే రాజేశ్వరరావు మాజీ ఎంపీటీసీ బొంకూరి కొమురయ్య బుస్సరి శివాజీ మాజీ వార్డ్ మెంబర్ హింగె రాజేశ్వరరావు, చిలుముల రమేష్, కరుణాకర్, మొందయ్య, కొమురయ్య, బాబు మజ్ను సుధాకర్ ఆనంద్ ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్ రామంచ స్వామి, రవి, అశోక్, శనిగరపు వంశీ మాదిగ, ప్రధాన కార్యదర్శి బొంకూరి అశోక్ మాదిగ, కార్యదర్శి బొంకురి ప్రభాకర్ మాదిగ,ప్రచార కార్యదర్శి బొంకూరి ప్రశాంత్ మాదిగ, కోశాధికారి చుంచు ప్రవీణ్ మాదిగ, సంయుక్త కార్యదర్శి మైస ప్రశాంత్, గోపాల్ పూర్ గ్రామ అధ్యక్షులు జూపాక సదానందం, పోగుల చిరంజీవి, జూపాక మధుకర్, మారెపల్లి సరోజన, జూపాక రమేష్,కుల పెద్దలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం



**వెంకటాపురం,జులై 07 (ప్రజాజ్యోతి) :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ముందు ఉన్న ఎంఆర్పిఎస్ దిమ్మ వద్ద మండల అధ్యక్షుడు తోకల శివ మాదిగ అధ్యక్షతన జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.మాదిగ గ్రామాలు సామాజిక న్యాయ చైతన్యమే మహాజన సోషలిస్టు రాజ్యాధికారానికి బాటని ముఖ్యఅతిథి ఎమ్మార్పీఎస్ మండలం ఇంచార్జి,మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డు గ్రహీత వావిలాల స్వామిమాదిగ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ దేశంలో అట్టడుగు పేద వర్గాలకు వారి బ్రతుకుల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో గత 31 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్యమాలు చేసి సాధించిన వృద్ధులు,వితంతువులకు,వికలాంగులకు పెన్షన్ పెంపు పథకాలే పేదల వైపు నిలబడ్డ నిజమైన పోరాటమని,పేద మహిళలపై హత్యలు,అత్యాచారాలు జరుగుతుంటే వాటిని నిర్మూలించాలనే పోరాటం చేసి ఫాస్ట్ ట్రాక్ చట్టాలనూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించామని తెలిపారు.అదే విధంగా ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లు రిజర్వేషన్ సాధించిన చరిత్ర మాదిగ దండోరదేనని వికలాంగులకు,వృద్ధులకు పెన్షన్ హెచ్చింపు కై పోరాట చరిత్ర పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్యమాన్ని మరువద్దని రాజకీయ పార్టీలకు,ప్రజాస్వామ్య మేధావులకు విజ్ఞప్తి చేశారు.ఈ దేశంలో అన్యాయంగా జైలు పాలు అయితే అట్టి ఉద్యమకారులను విడుదల చేయాలని పోరాట కార్యచరణ తీసుకొని ఉద్యమ నాయకులను విడుదల చేయించిన చరిత్ర మందకృష్ణ మాదిగదని పేర్కొన్నారు.ఈ గ్రామంలోని ఆదివాసి ప్రజలు,దళితులు,మహాజన వాదులందరు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆలోచనలో మహాజన సోషలిస్టు రాజ్యాధికారానికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా మందకృష్ణ మాదిగ జన్మదినమైన జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 31 సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ప్రతి మాదిగ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దెలలో ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించి గ్రామాలలో మాదిగ దండోర పండుగను జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వేల్పుల మల్లేష్ మాదిగ మండల సీనియర్ నాయకులు,కోగిల మల్లికార్జున్ మాదిగ,వేల్పుల మనోజ్ మాదిగ,వెంకటాపురం మండల సీనియర్ నాయకులు వేల్పుల వెంకటేష్ మాదిగ,అడ్డూరి రాములు మాదిగ,వెంగళరావుపేట గ్రామ అధ్యక్షులు కోయిల ఆనంద్ మాదిగ,వేల్పుల బాబురావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించిన బిఆర్ఎస్ నాయకులు




**వెంకటాపురం,జులై 07 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని బిఆర్ఎస్ పార్టీ వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు అన్నారు.బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన నిరసనగలం కార్యక్రమానికి వెళుతున్న నాయకులను,కార్యకర్తలను వెంకటాపురం పోలీసులు సోమవారం ఉదయం ముందస్తుగా అరెస్టుచేసి ఆందోళన కార్యక్రమానికి వెళ్లకుండా నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా గంప రాంబాబు మాట్లాడుతూ..ప్రశ్నించే గొంతుకలపై భౌతిక దాడులకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో శాంతియుతంగా నిర్వహించ తలపెట్టిన ప్రజా నిరసనగలం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున వెళుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను పోలీసు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి నిర్బంధించడం అన్యాయమని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం,నాయకులు చేస్తున్నటువంటి అక్రమాలను,అవినీతిని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలం గడుపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారం రాకముందు ఆరు గ్యారెంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మభ్యపెడుతూ పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉంటుందని,అది తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం నడుచుకోవాలని సూచించారు.ఈమధ్య సల్వాయి గ్రామంలో సుక్క రమేష్ అనే యువకుడు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో అవినీతి,అక్రమాలు జరుగుతున్నాయన్న నిజాన్ని నిర్భయంగా సోషల్ మీడియాలో ప్రజలకు తెలియజేస్తూ ప్రశ్నించినందుకు అతన్ని చిత్రహింసలు పెట్టి వేధించి ఆత్మహత్యకు కారణమైనటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి ప్రభుత్వం సిట్టింగ్ జడ్జి ద్వారా న్యాయ విచారణ జరిపించి దోషులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన వారిలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు,ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్,పార్టీ అధికార ప్రతినిధి దర్ర దామోదర్,సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ,ముదుంబా శ్రీనివాస్,గద్దం వివేక్,శాంతమూర్తి యాదవ్,మాజీ సర్పంచ్ లు పూనెం శ్రీదేవి,సూరిబాబు,యూత్ అధ్యక్షులు నాని,బట్టా నాగేందర్,మంచర్ల నాగేశ్వరరావు,కొప్పుల మల్లికార్జున్,కొప్పుల వినోద్,ఎస్సీ సెల్మండలఅధ్యక్షులుచిట్టిబాబు,బద్దిఆదినారాయణ,జానకమ్మ ,కృపావతి,బొల్లె రామకృష్ణ,మల్లేష్ తదితరులు ఉన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**-సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారెపల్లి మల్లేష్**



**టేకుమట్ల జులై 07 ప్రజాజ్యోతి న్యూస్ :** ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కార్మికుల హక్కుల సాధన కోసం ఈనెల 9న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ విజ్ఞప్తి చేశారు. మోడీ ప్రభుత్వం గత 11.సంవత్సరాల నుండి కార్మిక కర్షక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా అనేక దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లను ఏర్పాటు చేయడం ద్వారా కార్మిక వర్గానికి తీరని ద్రోహం మోడీ ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు మోడీ పాలన పెట్టుబడి కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన విధానాలను రూపొందిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరిస్తూ ఆదానీ అంబానికి అమ్మేస్తున్నారని మండిపడ్డారు ఎన్నికల ముందు మోడీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లేదని కార్మికుల హక్కుల సాధన కోసం రైతుల సంక్షేమం కోసం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా అన్ని జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెను ఈనెల 9న జయప్రదం చేయాలని సంఘటిత అసంఘటిత కార్మికులు కర్షకులు ఉద్యోగస్తులు మేధావులు విద్యావంతులు విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పనిదినాన్ని అమలు చేయడం కేంద్ర ప్రభుత్వానికి కొమ్ము కాయడం తప్ప మరొకటి కాదు తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

# ప్రయివేట్ స్కూల్స్ వద్దు.. ప్రభుత్వ బడ్డే ముద్దు: హెడ్మాస్టర్ విద్యాసాగర్





**డోర్నకల్ జూలై 7( ప్రజాజ్యోతి)...**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని చిలుకోడు గ్రామంలో సోమవారం ప్రయివేట్ స్కూల్ బస్సులను గ్రామంలోకి రాకుండా అడ్డుకున్నారు. "ప్రయివేట్ స్కూల్స్ వద్దు.. ప్రభుత్వ బడే ముద్దు" అంటూ నినదిస్తూ స్కూల్ బస్సులను ఆపిన ఎంపీపీ ఎస్ హెడ్మాస్టర్ తలారి విద్యాసాగర్, యువకులు నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థులను ప్రయివేట్ పాఠశాలలకు పంపకుండా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు పంపి విద్యను అభ్యసించేలా విద్యార్థుల తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరారు. వేలకువేలు ఫీజులు చెల్లించి జేబులు గుల్ల చేసుకోవద్దని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు.ప్రభుత్వ పరంగా పిల్లలకు పుస్తకాలు, దుస్తులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, సకల సదుపాయాలతో కల్పిస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారికి మున్ముందు రోజులలో పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వారు చెప్పారు.

# కుటుంబ సభ్యులపై విచక్షణ రహితంగా ఆరుగురు దాడి

## -దాడి చేసిన వారిని శిక్షించాలని జాతీయ రహదారిపై ధర్నా

**శాయంపేట జూలై 7 ప్రజా జ్యోతి :**
గర్భిణి అని చూడకుండా దాసరి మౌనిక, నరేష్ ల పై ఇటిక పెల్లలతో ఆరుగురు వ్యక్తులు దాడి చేసి గర్భిణి అయిన మౌనికను జుట్టు పట్టుకొని కొట్టిన సంఘన మాందారి పేట గ్రామంలో చోటు చేసుకుంది.పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన తక్కళ్ల భాస్కర్బాధితుడు భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన తక్కళ్ల భాస్కర్ జెసిబీ మిషన్ నడుపుకుంటున్న జీవనాన్ని కొనసాగిస్తున్నాడు భాస్కర్ తన జెసీబీ అన్న తక్కళ్ల సాంబయ్య కు చెందిన ట్రాక్టర్లతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మొరము తోలుడు పనులు చేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఇదే గ్రామానికి చెందిన కొమ్ముల విష్ణు,కొమ్ముల మల్లికార్జున్, కొమ్ముల సుమంత్ లు తమ వద్దకు వచ్చి ప్రతి ట్రాక్టర్ ట్రిప్ కు 200 రూపాయలు ఇస్తేనే చెరువుల మట్టిని తీయాలని లేకపోతే మంచిగా ఉండదని బెదిరించారని మేము వారికిడబ్బులు ఇవ్వకపోతే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వద్దకు వెళ్లి దౌర్జన్యంగా డబ్బులు వసూల్ చేశారని, ఆదివారం తోలిన మొరం ట్రిప్ లకు విష్ణు, మల్లికార్జున్, సుమంత్ లకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, మేము డబ్బులు ఇవ్వకపోవడంతో వారితో పాటు కొమ్ముల దిలీప్, కొమ్ముల సందీప్, కొమ్ముల నిఖిల్ లు ఆదివారం రాత్రి సమయంలో వచ్చి నానా బూతులతో దుర్భషలాడుతూ భాస్కర్ బావమరిది అయిన దాసరి నరేష్ తన భార్య మౌనిక 7నెలలగర్భివతి అని కూడా చూడకుండా దాడి చేశారని, ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు భాస్కర్ తెలిపారు.

**-దాడి చేసిన వారిని శిక్షించాలని జాతీయ రహదారిపై ధర్నా**

**-నిలిచిన వాహనాలు:**బాధితులకు న్యాయం చేయాలని సోమవారం బాధితులు, గ్రామస్థులు ముదిరాజ్ కుల సంఘాల వారు జాతీయ రహదారి (353) పై ధర్నా చేశారు. దీంతో భారీగా ఇరువైపుల వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్





అంతరాయం కలిగింది విషయం తెలుసుకున్న ఎస్సై జక్కుల పరమేష్ బాధితులతో ఫోన్ లో మాట్లాడి తమకు న్యాయం చేస్తామని హామి ఇవ్వడంతో ధర్నా విరమించారు.దీంతో వాహనాలు వెళ్లిపోయాయి.

**-మేము ఎమ్మెల్యే మనుషులమంటూ దాడి**

**-బాధితురాలు (గర్భిణి) దాసరి మౌనిక:**తాము ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మనుషులమంటూ మీరు ఎవరికి చెప్పుకున్న మమల్ని ఎవరు ఏం చేయలేరని కొమ్ముల విష్ణు మల్లికార్జున్, సుమంత్ నిఖిల్ దిలిప్ సందీప్ల నానా బూతులతో దుర్భషలాడుతూ తన భర్త నరేష్ ను ఇష్టం వచ్చినట్లు పిడి గుద్దులు గుద్ది దాడి చేశారని తెలిపారు. తాను 7 నెలల గర్భిణి ని అని కూడా చూడకుండా జుట్టు పట్టి ఈడ్చి కొట్టడమే కాకుండా ఇటిక పెల్లలతో దాడి చేశారని వారితో ప్రాణహాని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. 20 గుంటల భూమి అమ్మి అయిన మిమ్మల్ని చంపుతామని బెధిరింపులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆరుగురుపై కేసు నమోదు:** ఎస్సై పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం తక్కెళ్ళ భాస్కర్ ట్రాక్టర్ యజమాని ఇంటికి వెళ్లి వారి కుటుంబం పై దాడి చేసిన ఆరుగురు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి అట్టే నిందితులను రిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు.

# కార్మికులంతా ఐకమత్యంగా పోరాడాలి : లంకదాసరి అశోక్

పరకాల, జూలై 07, (ప్రజా జ్యోతి) :
పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ 9 వ తారీకు దేశవ్యాప్త సమ్మె కోసం పరకాల వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ, ఎస్ డబ్ల్యూ సి బియ్యం గోదాం జనరల్ మేనేజర్ గుజ్జుల ప్రశాంత్ లకు వినతిపత్రం ఇచ్చిన ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లంకదాసరి అశోక్. ఆయన మాట్లాడుతూ దేశంలోనే కార్మికులు దశాబ్దాలుగా కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వము కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్మికుల హక్కులను చట్టాలను బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేయడాని కార్మికులంతా వ్యతిరేకించాలని కార్మిక హక్కులు ఉపసంహరించుకోనే వరకు కార్మికులంతా ఐక్యమత్యంతో పోరాడలని కోరారు.



ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు నాగెల్లి శంకర్, కోడపాక ఐలయ్య, కోగిల శంకరయ్య, కోడపాక చిరంజీవి, శ్రీపతి రాజయ్య, రేణిగుంట్ల రాజయ్య, కోట యాదగిరి, బండారి రాజు, దుడ్డే పోశాయ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఎం సి ఆర్ బి డైరెక్టర్ కు సన్మానం చేసిన వాకర్స్



**భీమదేవరపల్లి ,జూలై 7 (ప్రజా జ్యోతి):**
నూతనంగా ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంక్ డైరెక్టర్ గా ఎన్నికైన సభ్యులు గుర్రాల భాస్కర్ రెడ్డికి కొత్తకొండ వీరభద్ర వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. వాకింగ్లో వాకింగ్ సభ్యుడైన గుర్రాల భాస్కర్ రెడ్డి ముల్కనూర్ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ అయినందున అతనికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాజుల సతీష్ , అనంతుల సత్యనారాయణ ,యాట పోలు శ్రీనివాస్,పిడిశెట్టి కనకయ్య , కోండ్ర రాజమౌళి, మారెడ్డి తిరుపతిరెడ్డి, కంచరి వెంకటేశ్వర్లు , ఎర్రబెల్లి వెంకట రమణారెడ్డి ,గుంటి సతీష్, దూడల కనకయ్య, మంగ కుమార్, సదానందం, అనంతుల రాజు, కోక్కర్ కొండ రాజు, సురేష్, డాక్టర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి లో ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**హసన్ పర్తి, జులై-07(ప్రజాజ్యోతి):**
హసన్పర్తి అంబేద్కర్ విగ్రహ ప్రాంగణం వద్ద నిర్వహించిన ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ మరియు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో 66వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్ తో పాటు బి ఆర్ ఎస్ ఉపాధ్యక్షుడు ఇమ్మడి రాజేందర్,ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక సభ్యులు బొట్ల బిక్షపతి, రాజారావు,బిక్షపతి, ఆరేపల్లి పవన్, మేకల రమేష్, ఆరేపల్లి శ్రవణ్, మేకల రాజేందర్, తల్లా సంపత్ మరియు తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

# తెలుగు విభాగం లో రజనీకుమార్ కి పి హెచ్ డి పట్టా ప్రదానం



**హసన్ పర్తి, జులై-07(ప్రజాజ్యోతి):**
కాకతీయ యూనివర్సిటీ లో జరిగిన కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ అగర్వాల్ విష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా తెలుగు విభాగం లో పి హెచ్ డి పట్టా పొందిన హసన్ పర్తి బి ఆర్ ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు డా.బండి రజనీ కుమార్.ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు తదితరులు అభినందనలు తెలిపారు.

## శ్రీ చైతన్య విద్యార్థినీలకు బాసర ట్రిపుల్ ఐటి సీట్లు.

### -ప్రిన్సిపాల్ మదార్.

**బయ్యారం జులై 7. ప్రజా జ్యోతిః**మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థినులు ముగ్గురు బాసర ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.గత విద్యా సంవత్సరం పదవ తరగతిలో ఉత్తీర్ణతతో అత్యధిక మార్కులు సాధించిన దాస్యం శరేనా,భూక్య సితార,షేక్ సమ్రీన్ లు బాసర ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించగా తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థినిలను ఘనంగా సన్మానించారు.పదవ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణతతో పాటు జిల్లా టాపర్ గా మహబూబాబాద్ శ్రీ చైతన్య స్కూలు నిలవడం జరిగింది.ఇప్పుడు ముగ్గురు విద్యార్థినిలు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించడం ఆనందకరం అని ప్రిన్సిపాల్ తెలియజేశారు.విద్యార్థులను ఉపాధ్యాయులను,తల్లిదండ్రులను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, స్టేట్ అకాడమిక్ స్టేట్ కోఆర్డినేటర్ జయరాజు,జోనల్ కోఆర్డినేటర్లు కృష్ణారావు,పార్వతి,గౌతమి లు ప్రత్యేకంగా అభినందించారు.పాఠశాల డీన్ నరేష్,సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం,వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి ,ప్రైమరీ ఇంచార్జ్ ప్రవల్లిక,ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ షాహనాజ్,ఏవో సుధాకర్,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఔషధ మొక్కల పెంపకంతో భావితరాలకు ఎంతో మేలు

### -ఆరోగ్యకర గ్రామ సమాజం వైపు అడుగులు

### -డాక్టర్ గుమ్మడవెల్లి శశిధర్ రావు

### -పరశురాంపల్లిలో మొక్కల పంపిణీ

**గణపురం ప్రజాజ్యోతి జూలై 07:** ఔషధ మొక్కల పెంపకంతో భావితరాలకు ఎంతో మేలు చేస్తాయని ఆరోగ్యకర గ్రామ సమాజం వైపు అడుగులు వేయడ జరుగుతుందనిడాక్టర్ గుమ్మడవెల్లి శశిధర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని పరశురాం పల్లి గ్రామంలో ఔషధ మొక్కలను పంపిణీ చేశారు.ప్రకృతితో ఆరోగ్యం మీ ఇంట్లోనే అనే నినాదం లో భాగంగా ,ప్రకృతి పరిరక్షణతోపాటు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచే లక్ష్యంతో పరశురాం పల్లి గ్రామంలో ప్రత్యేకంగా ఔషధ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గుమ్మడవెల్లి శశిధర్ రావు మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో మన జీవనశైలి వేగంగా మారిపోతున్నదని రసాయనాల వాడకం పెరిగిన కొద్దీ ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయని ఆయన అన్నారు. అలాంటి సమయంలో ప్రకృతితో మమేకమవడం, ఇంట్లోనే సహజమైన ఆరోగ్య పద్ధతులను అనుసరించడం ఎంతో అవసరంమని తెలిపారు, ఈ సందర్భంగా ప్రతి ఇంట్లో కనీసం ఐదు, ఆరు రకాల మొక్కలు ఉండాలని తెలిపారు ఈ సందర్భంగా ఉసిరి, కరివేప, మునగ చెట్టు, నిమ్మ మొక్కలను గ్రామస్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ ప్రకృతి వైద్యం ఆరోగ్యానికి మార్గదర్శి పకృతి వైద్యం అనేది శరీరాన్ని స్వయంగా స్వస్థతకు తీసుకెళ్లే ప్రక్రియ అని ఇది పంచభూతాల ఆధారంగా పనిచేస్తుందని భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం. ఈ మూలకాలను సమతుల్యంగా ఉంచడం ద్వారా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచవచ్చున్నారు తులసి, అల్లం, మిరియాలు వంటి సహజ పదార్థాలతో కషాయాలు తయారు చేసి తీసుకోవడం ద్వారా జలుబు, దగ్గు వంటి సాధారణ సమస్యలకు ఉపశమనం ఇస్తాయని తెలిపారు.మొక్కలతో పాటు వాటివల్ల ఆరోగ్య ప్రయోజనాలపై తెలియజేసారు.మొక్క పేరు ఉపయోగాలు ఉసిరి రోగనిరోధక శక్తిని పెంచుతుందని విటమిన్ సి సమృద్ధిగా ఉంటుందని కరివేప జీర్ణక్రియకు సహాయపడుతుందనిచర్మ సమస్యలకు ఉపశమనంమునగ చెట్టు పోషక విలువలతో నిండిన ఆకులు, కీళ్ల నొప్పులకు ఉపశమనం నిమ్మ శరీర డిటాక్స్, జలుబు నివారణ, రుచికరమైన ఆహారంలో భాగం అని వివరించారు.ఈ కార్యక్రమం పట్ల గ్రామస్థులు ఎంతో ఉత్సాహంగా స్పందించారని "ఇలాంటి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని మన ఆరోగ్యాన్ని మనమే సంరక్షించుకోవాలని గ్రామస్థులు పేర్కొన్నారు.ప్రతి ఇంట్లో ఇలాంటి మొక్కలు ఉంటే, ప్రతి ఇల్లు ఆరోగ్యం బాగుంటుందనే సందేశాన్ని ఈ కార్యక్రమం విజయవంతంగా చాటింది. ఈ కార్యక్రమం లో గ్రామస్థులు కట్కూరి తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తే హీరో..అవుతావా

### -నీ నైజం మండలంలో తెలవంది ఎవరికి-అధికారం ఎక్కడుంటే అక్కడే నీ పాగ

### -నీచ రాజకీయాలకు పాల్పడితే ప్రజలే బుద్ధి చెబుతారు-బిఆర్ఎస్ ముఖ్య నేతల ఫైర్

**బయ్యారం,జులై 7. ప్రజా జ్యోతిః**

అధికారం ఎక్కడుంటే అక్కడ ఉండే మధుకర్ రెడ్డి నీ నైజం బయ్యారం మండల ప్రజలకు తెలియదా.. బిఆర్ఎస్ పార్టీలో ఉన్నన్ని రోజులు కేసిఆర్ కు పాలాభిషేకం చేస్తివి , కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ పార్టీ దయ్యం అయిందా...? అంటూ బిఆర్ఎస్ జిల్లా,మండల నేతలు ఏనుగుల ఐలయ్య, మండల అధ్యక్షుడు తాత గణేష్ ,సొసైటీ ఉపాధ్యక్షుడు గంగుల సత్యనారాయణ,మురళి నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఘాటు విమర్శలు చేశారు. సోమవారం కోదండరామ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ 2014 నుండి 2018 వరకు కాంగ్రెస్ పార్టీలో బిఫామ్ పై గెలిచి కెసిఆర్ దేవుడంటూ అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలో చేరి సీతారామ ప్రాజెక్టు 2016 -17 సంవత్సరంలో కుడి,ఎడమ కాలువల నుండి త్రాగు, సాగునీటి కోసం ప్రాజెక్టు నిర్మాణం కోసం పార్టీ పాటు పడిందని ఆనాడు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి అప్పుడే కదా గెలిచింది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైసీపీ నుండి గెలిచి అధికార పార్టీలో చేరారని ఆనాడు ఇల్లందు నియోజకవర్గంలో నుండి కోరం కనకయ్య ఎమ్మెల్యేగా గెలిచి కుడి కాలువ రోల్లపాడు నుండి బయ్యారం చెరువుకు నీటిని తరలిస్తామని డిపిఆర్ తయారు చేసి దానిని కొంత మంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం రైట్ కెనాల్ ను మరిచి ప్రాజెక్టు నీటిని పాలేరుకు తరలిస్తున్న నోరు మెదపని, ఆనాటి ,నేటి ఎమ్మెల్యే కోరం కనకయ్య కాదా.. అని నేడు ప్రభుత్వంలో ఉండి దానిని ఎందుకు అడ్డుకోవడం లేదని, అధికారం ఎక్కడుంటే అక్కడ వాళ్ళు ఉండటమే ధ్యేయంగా పని చేస్తున్నారని,ఎద్దేవా చేశారు. ఎవరిని మోసం చేయ్యాలని కేసీఆర్ బొమ్మలతో రాస్తారోకోలు నిర్వహించి దహనాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వ పాలనలో అన్ని పదవులు అందుకొని నేడు కేసిఆర్ అధికారం పోయేసరికి దయ్య మయ్యారా అంటూ, నైతిక విలువలు ఉంటే .. దమ్ముంటే బిఆర్ ఎస్ బిక్ష తో పదవిలో ఊరేగుతున్న సొసైటీ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని తీవ్ర విమర్శలతో ఖండించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ దయాదాక్షిన్యాలతో సొసైటీ చైర్మన్ అయి మండల ప్రజలలో, రైతులలో అపోహలు సృష్టిస్తూ.. హీరో కావాలని చూస్తున్నావా అని, సీతారామ ప్రాజెక్టు నీటిని తరలించక పోతున్న కొత్త డ్రామాకు కాంగ్రెస్ నాయకులు తెరలేపారని, దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి గోదావరి నీటిని తెస్తామని, కల్లబొల్లి కబుర్లు చెబుతూ, మరోసారి మోసం చేసేందుకు,స్తానిక ఎమ్మెల్యే, ఇక్కడి కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారని ఆరోపించారు. మరో ఐదు సంవత్సరాలు ఇదే కాలయాపనతో రైతుల నోళ్లల్లో మట్టి పోయాలని చూస్తున్నారని,



దీనిని రైతులు గమనించాలని అన్నారు. హరిప్రియ 2018లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి నియోజకవర్గ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీలోకి చేరారని గుర్తు చేశారు .20-23 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాలతో మాజి మంత్రి సత్యవతి రాథోడ్ సహకారంతో కుడి కాలువ ద్వారా బయ్యారం చెరువు కు నీటిని అందించేందుకు మాజి ఎమ్మెల్యే హరిప్రియ 3200 కోట్లతో డి.పి.ఆర్ తయారు చేసి 2023 లో ఆర్థిక శాఖకు ఇచ్చారని, వారి వద్ద పెండింగ్ ఉంటే, ఫైలు కదిలించలేని కాంగ్రెస్ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ఇదే కాకుండా మున్నేరు ప్రాజెక్ట్ కు 162 కోట్ల రూపాయలతో పొంగులేటి,తుమ్మల,బట్టి, ముగ్గురు మంత్రులు పాలేరుకు నీటిని తరలించేందుకు కుట్రలు పన్నుతూ ఇక్కడి ప్రాంతాన్ని ముంపు ప్రాంతంగా తయారు చేసేందుకు,నీటిని కొల్లగొట్టేందుకు మరో పతక రచన చేస్తున్నారని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పాశవీక చర్యలని, దీనిని నియోజకవర్గ ,మండల రైతులందరూ ముక్తకంఠంతో ఖండించాలని, ఈ ప్రాజెక్టు నిర్మాణం అయితే బయ్యారం రైతులకు తీరని నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం బయ్యారం చెరువుకు గోదావరి నీటిని తరలించి సస్యశ్యామలం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల దశల వారి ఆందోళన, ఉద్యమాల కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలు విని మరోసారి మోసపోవద్దని హితవు పలికారు. రాబోయే రోజుల్లో ,కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతంలో నాయకుల తప్పుడు విధానాల తో భూస్థాపితం అవుతుందని స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తమ ఉనికిని చాటేందుకు బిఆర్ఎస్ పార్టీపై అవాకులు ,చవాకులు పేలుతూ మీడియా ముందుకు వస్తూ షో చేస్తున్నారని, దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో జర్పుల శీను,లక్ష్మణ్‌నాయక్,వీరభద్రం,సంపత్ యాదవ్,ఉదయ్,సింగారం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జెండా ఆవిష్కరణ



**గణపురంప్రజాజ్యోతి జులై 07:**

గణపురం మండల కేంద్రంలోఘనంగాఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించగా ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి జిల్లా ఇంచార్జి కొలికపోగు వెంకటేశ్వర్లు,ఎమ్మెస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ గాజుల బిక్షపతి,మండల ఇంచార్జి బొల్లి బాబు,రత్నంరవి హాజరయ్యారు. అనంతరంజెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి,రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందక పోవడం వల్లనే మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారనీ, జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ముప్పై ఏళ్ళు రాజీలేనిపోరాటంసాగిందని పోరాట ఫలితంగానే రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని, మాదిగలకు 9% రిజర్వేషన్లుదక్కాయన్నారు.ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలు మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు అందిపుచ్చుకొనిఅన్నిరంగాల్లోఅభివృద్ధిలోకిరావాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అరుముల్ల ఎల్లస్వామి, చిలువేరు ఉదయాకర్,తిక్క రాధా కిషన్, కొంపెల్లి సాంబయ్య, యువత, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న
### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం ప్రజాజ్యోతి జులై 07:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం ఉదయం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యేకు ప్రోటోకాల్ పద్ధతిలో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ ప్రాంగాణంలో ఉన్న వేదాశీర్వచన మండపంలో ఎమ్మెల్యేకు పండితులు ఆశీర్వచనం చేసి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్యే వెంట ఆలయ అధికారులు, ప్రోటోకాల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు ను పరామర్శించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**వరంగల్ సిటీ, జూలై 7 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఏకశిలా నగర్ ప్రాంతానికి చెందిన సాక్షి రిపోర్టర్ భూసారపు వెంకటేశ్వర్లు ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స (స్టంట్) జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు సోమవారం వెంకటేశ్వర్లు నివాసానికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రదీప్ రావు వెంట బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నె రవీందర్, మండల అధ్యక్షులు బొరిగం నాగరాజు, జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ కొమాకుల నాగరాజు, బిజెపి నాయకులు ఐలు నాగరాజు, చిమ్మని శ్రీకాంత్, నవీన్ భీమ్ తదితరులు ఉన్నారు.

## డోర్నకల్ మండలంలో మొహరం (పీరీల పండుగ) సోమవారం ఘనంగా ముగిశాయి

**డోర్నకల్ జూలై 7 (ప్రజాజ్యోతి)...**డోర్నకల్ మండలంలోని చిలుకోడు, వెన్నారం గొల్లచర్ల, ఉయ్యాలవాడ, తోడేళ్లగూడెం, సంకీసా, ములకలపల్లి, అమ్మపాలెంతోపాటు తదితర గ్రామాల్లో పీర్ల పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కుల మతాల కతీతంగా ఈ వేడుకలు జరుపుకుంటారు. మొహరం నెల ప్రారంభంలో పీరీలను ఆశూర్ ఖానాలో కూర్చోబెట్టి పది రోజుల పాటు ఆశూర్ ఖానా వద్ద గుండం ఏర్పాటు చేసి తెలంగాణ యాసలో చుట్టూ తిరుగుతూ పాటలను పాడారు. పదవరోజు పీరీలను ఆయా గ్రామాల్లో డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగించి సాయంత్రం చెరువుల వద్దకు బావల వద్దకు తీసుకెళ్లి శాంతింపజేశారు. గ్రామాల్లో వివిధ వేషధారణలో ప్రజలు ఉన్నారు. భక్తులు భారీగా హాజరై పీరీలకు కుడుకలు,దట్టీలు సమర్పించారు. గత పది రోజులుగా గ్రామాల్లో పండుగ వాతావరణం సోమవారం మొహరం వేడుకలు ముగిశాయి.



## ములుగు జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ములుగు జిల్లాకు ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా ఇంఛార్జి తనుగుల విజయ్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యామ్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు మరాఠి రవీందర్,ప్రధాన కార్యదర్శి గజ్జెల ప్రసాద్,కల్లెపెల్లి రమేష్ నేస్తం ఫౌండేషన్



వ్యవస్థాపకుడు నక్కరాజు, ములుగు మండల అధ్యక్షుడు కోతి కార్తీక్, వివిధ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు చేపట్టిన కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మకు చిరు సన్మానం చేయడం జరిగింది.తనను సన్మానించిన వారందరికీ బొమ్మకంటి రమేష్ వర్మ కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ జిల్లా వోపా అడ్ హక్ కమిటీ కన్వీనర్ గా కుందోజులవన్ ఏకగ్రీవం ఎన్నిక

**డోర్నకల్ జూలై 7 (ప్రజా జ్యోతి)...** తెలంగాణ విబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా వోపా అడ్ హాక్ కమిటీ కన్వీనర్ గా కుందోజ్ లవన్ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ కన్వీనర్ వేములవాడ ద్రోణ చారి, కోకన్వీనర్ విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో నియమాక



పత్రాన్ని కుందో లవన్ కు అంద జేసినట్లు, ద్రోణాచారి విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా కుందోజ్ లవన్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతానని వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు.

## న్యాయశాస్త్రంలో డాక్టరేట్ పొందిన జడ్జి కంచ ప్రసాద్
### - గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగ స్వీకరణ

**వరంగల్ సిటీ, జూలై 7 (ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని రంగశాయిపేటకు చెందిన ప్రముఖ న్యాయమూర్తి కంచ ప్రసాద్ న్యాయశాస్త్రంలో డాక్టరేట్ అవార్డ్ అందుకున్నారు. సోమవారం హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు. కంచ ప్రసాద్ న్యాయశాస్త్రంలో వరంగల్ కాకతీయ యూనివర్సిటీ నుండి ఎల్ ఎల్ బి, గుంటూరు లోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుండి ఎల్ ఎల్ ఎం విద్యను పూర్తి చేసి న్యాయమూర్తిగా ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తూ ఇటీవల జగిత్యాల జిల్లా నుండి సికింద్రాబాద్ 10వ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ గా బదిలీపై వెళ్లి పదవి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కంచ ప్రసాద్ న్యాయ శాస్త్ర విభాగంలో "జువైనల్ జస్టిస్ సిస్టం ఇన్ ఇండియా




ఏ స్టడీ విత్ రిఫరెన్స్ టు ఫంక్షనింగ్ ఆఫ్ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ఇన్ తెలంగాణ స్టేట్" అనే అంశం మీద రీసెర్చ్ చేసి థీసెస్ సమర్పించినందుకు గాను కాకతీయ యూనివర్సిటీ వారు కంచ ప్రసాద్ కి డాక్టరేట్ (పి హెచ్ డి) అవార్డును ప్రకటించినారు. ఈ సందర్భంగా డా. కంచ ప్రసాద్ ను 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినారు. జడ్జిగా ఉద్యోగ బాధ్యతను నిర్వర్తిస్తూనే న్యాయ శాస్త్రానికి సంబంధించిన అంశంపై రీసెర్చ్ చేసి డాక్టరేట్ పొందిన ప్రసాద్ రంగశాయిపేట వాస్తవ్యుడు కావడం మా అందరికీ గర్వకారణమని అన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బుక్క సతీష్ కుమార్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన ఉండాలి: కరస్పాండెంట్ వక్కుంతుల అప్పారావు



**డోర్నకల్ జులై 7 (ప్రజా జ్యోతి)...** విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన ఉండాలని, విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని బ్రిలియంట్ హై స్కూల్ కరస్పాండెంట్ వక్కొంతుల అప్పారావు అన్నారు. సోమవారం పాఠశాలలో స్టూడెంట్ అకాడమిక్ క్యాలెండర్ లో భాగంగా స్కూల్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, కెప్టెన్, వైస్ కెప్టెన్ ప్రజా పద్ధతిలో ఎన్నికల నిర్వహణ కోసం విద్యార్థులకు ఓటు హక్కు కల్పించారు. 13 విభాగంలో పోటీలో నిలబడ్డారు. పోలింగ్ ఆఫీసర్, బూత్ ఏజెంట్లను మైక్రో అభ్యర్థులను ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో విద్యా ర్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. విద్యార్థి దశ నుంచే ఎన్నికలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ప్రజా పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని కరస్పాండెంట్ వక్కంతుల అప్పారావు, ప్రిన్సిపాల్ అప్సర బేగం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, టీచర్స్ పాల్గొన్నారు







# మైలారం గ్రామంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

## ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

**రాయపర్తి జులై 7 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలపద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినం, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చలి యాకయ్య, పార్టీ నాయకులు చిర్ర దర్గయ్య అధ్యక్షతన జరుగగా ఈ వేడుకలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డ.మరియు రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గారే నర్సయ్య ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్,మండల పార్టీ నాయకులు పెద్దగోళ్ళ రాజ్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, గాడిపెల్లి రాములు, చిర్ర బిక్షపతి కుంట రాంబాబు, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, బల్లెం యాదగిరి, చందు లక్ష్మన్, గారే నరేష్లి స్థానిక నాయకులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**టేకుమట్ల జులై 07 ప్రజాజ్యోతి న్యూస్ :**
ఎంఆర్పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు టేకుమట్ల మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ ఆధ్వర్యంలో రాఘవరెడ్డిపేట, గరిమిళ్లపల్లి,రాఘవాపూర్,వెలిశాల,వెంకట్రావ్ పల్లి,బూర్నపల్లి, ఎంపేడు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి,స్వీట్లు పంపిణి చేశారు. అలాగే సాయంత్రం మండల కేంద్రం లో స్క్రీన్ పై మందకృష్ణమాదిగ బర్త్ డే వేడుకలను ఏర్పాటు చేయగా మండల ప్రజలు చూసి తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 31 సంవత్సరాల క్రితం ఏర్పాటుఅయిన ఎమ్మార్పీఎస్ అనేక ఉద్యమాలు,ప్రజా పోరాటాలు చేసిందని, ఎస్సీ వర్గీకరణ మంద కృష్ణ మాదిగ ఉద్యమ ఫలితం అని,రానున్న రోజుల్లో మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు పని చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంకేఎం ఫాలోవర్ దూడపాక శ్రీను, మాదిగ




జిల్లా నాయకులు అక్కల రాజయ్య,కన్నూరి సారయ్య,మండల ఎంఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్,ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్,స్వర్గం, ఎల్కటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీత్లా భవాని పండుగను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి

### -రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు సీత్లా భవాని పండుగ జరుపుకోవాలిని

### -బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్

**చెన్నారావుపేట జులై7( ప్రజా జ్యోతి):**
బంజారా సాంస్కృతి సాంప్రదాయం పకృతి పండుగ అయిన సీత్లా భవాని పశువులు దాటుడు పండుగనుతెలంగాణ రాష్ట్ర బంజారా ప్రజలు 08-07-2025 రోజున చాందిని రాత్ శుక్లపక్షం మంగళవారం రోజున జరుపుకోవాలని కోరారుఅదే రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వానికి కోరారు పకృతిని ఆరాధించే బంజారా సోదరులు సోదరీమణులు పశు సంపద మంచిగా ఉండాలని ఏడుగురు అమ్మవార్లను పూజిస్తారు పైరు పంటలు గోసంపద అంటు రోగాలు రాకుంట సీత్లా భవాని అమ్మవారు కాపాడుతారని బంజారా ప్రజల విశ్వాసం, బంజారా లు ఆరాధించే ఈ సీత్లా భవాని పండుగను ఏడుగురు అమ్మవార్ల రూపాలలో కొలుస్తారు పండుగను ఘనంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30 లక్షల బంజారా బిడ్డలు గ్రామ పెద్దలు సంఘ నాయకులు జాతి పెద్దలు ఒకే రోజున జరుపుకోవాలని కోరారు.



# ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషిచేయాలి

## జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 7 (ప్రజాజ్యోతి):**
ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పోలీసు అధికారులు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ వివిధ రకాల సమస్యలతో వచ్చిన 18 మంది బాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించాలని, ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా, పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలనీ పేర్కొన్నారు.



# నూతన పాఠశాలలు ప్రారంభం

**వెంకటాపురం,జులై 07 (ప్రజాజ్యోతి) :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ప్రాథమిక విద్యను ఏజెన్సీ పల్లెలకు చేరువ చేయాలని సంకల్పించింది.దీనిలో భాగంగా వెంకటాపురం మండలానికి నూతనంగా నాలుగు పాఠశాలల మంజూరు అయ్యాయి.మంజూరైన పాఠశాలలను రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు సోమవారం యోగితా నగర్,శాంతినగర్,మోట్లగూడెం,యాకన్న గూడెం గ్రామాలలో ప్రారంభించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి జీవివి సత్యనారాయణ తెలిపారు.నూతన పాఠశాలల కార్యక్రమంలో లక్ష్మీ నగరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె రవీందర్,అలూబాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి వెంకటరావు,క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ రాంబాబు,నర్సింహులు,రాజారావు,బర్లగూడెం మాజీ సర్పంచ్ కోర్సా నరసింహమూర్తి,ఉపాధ్యాయులుసూర్యనారాయణ,స్వరూప,భుజంగరావు, చందన,కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ వారు,గ్రామ పెద్దలు,యువత,విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొని వారి గ్రామానికి పాఠశాల మంజూరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.



# న్యాయ శాస్త్రంలో గోల్డ్ మెడల్ పొందిన కొల్లూరి రచనశ్రీ

**వరంగల్ సిటీ, జూలై 7(ప్రజాజ్యోతి):**నగరంలోని రంగశాయిపేటకు చెందిన కొల్లూరి రచనశ్రీ న్యాయ శాస్త్రం (ఎల్.ఎల్.బి, ఎల్.ఎల్.యం) లో ఉత్తీర్ణత చెంది గోల్డ్ మెడల్ సాధించారు. సోమవారం హన్మకొండ కాకతీయ యూనివర్సిటీలో జరిగిన 23వ స్నాతకోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్, కేయూ ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమంలో న్యాయ శాస్త్రం( గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్) లో గోల్డ్ మెడల్ సాధించిన కొల్లూరి రచనశ్రీ గవర్నర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ డైరెక్టర్ డా.శ్రీనివాస్ రెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె ప్రతాపరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. కొల్లూరి రచనశ్రీ తండ్రి ??కొల్లూరి యోగానంద్ బిజెపి రాష్ట్ర నాయకులుగా ఉన్నారు. భర్త డాక్టర్ శివకుమార్ ప్రముఖ యూరాలజీ వైద్యులుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ అందుకున్న రచనశ్రీ మాట్లాడుతూ తాను అనుకున్న లక్ష్యాన్ని అందుకున్నందుకు సంతోషంగా ఉందని, తాను ఎన్నుకున్న న్యాయవ్యవస్థలో లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేస్తానని అన్నారు. రంగశాయిపేట కు చెందిన అభ్యుదయ సేవాసమితి అధ్యక్షుడు, సామాజిక వేత్త మండల పరశురాములు రచనశ్రీ కి శుభాకాంక్షలు తెలిపి సంతోషం వ్యక్తపరిచారు. రచనశ్రీ ప్రస్తుతము ప్రముఖ న్యాయవాది వి విగ్నేష్ వద్ద న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్నారు.




# రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

### - మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజి సమీపంలో ఘటన

**మరిపెడ, జూలై07(ప్రజాజ్యోతి):**
బారికేట్లను ఢీకొని ద్విచక్ర వాహనదారుడికి గాయాలైన సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజి సమీపంలో జాతీయ రహదారి 565 ఆదివారం రాత్రి జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..నరసింహులపేట మండలం మూడు తండా కు చెందిన మూడ్ వేణు మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సూర్యా పెట్రోల్ బంక్ యజమాని డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో రోజు లాగానే విధులకు హాజరై పని ముగించుకొని ఇంటికి బయలుదేరాడు.కాగా మూడు రోజుల క్రితం ఎల్లంపేట సమీపంలో రోడ్డుపై రెండు లారీలు ఢీకొని దగ్ధమవగా ప్రమాద స్థలం వద్ద పోలీసులు బారికేట్లను ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో స్వగ్రామానికి వెళ్తున్న వేణు బైకు బారికేటును ఢీకొని కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో వేణుతలకు గాయాలవగా 108 లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనస్థలికి పోలీసులు చేరుకుని ప్రాథమిక విచారణ జరిపారు.



# ఏదైనా ప్రాణహాని జరిగితేనే మా గ్రామాన్ని పట్టించుకుంటారా

**- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నిత్యం భయభ్రాంతులకు గురవుతూ జీవిస్తున్న గ్రామస్తులు**





**పర్వతగిరి, జులై 07 (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని తీతామాన్ తండా గ్రామంలో నిర్లక్ష్యంగా సపోర్ట్ కేబుల్ ఆధారంగా ఉన్న విద్యుత్ పోల్ సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్, కరెంటు తీగలు నివాస గృహాల మీదనే వేలాడుతూ ఉండడంతో నిత్యం భయభ్రాంతులకు గురవుతూ జీవిస్తున్న గ్రామస్తులు. విశ్వసనీయ సమాచారంతో గ్రామానికి వెళ్లిన విలేకరులతో సోమవారం రోజు మాలోత్ శంకర్, మాలోత్ రాములు, మాలోత్ నర్సింహా మాట్లాడుతూ మా తండాలో కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ సమస్యలు ఉన్నాయని విద్యుత్ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని తెలిపారు. గ్రామం లో సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ పోల్ సపోర్ట్ తీగల ఆధారంగానే ఉంది గట్టిగాలి వస్తే ఏ సమయంలో కూలుతుందో తెలియని పరిస్థితి, ఒకవేళ ఈ పోల్ కూలితే గ్రామం మొత్తం కరెంటు షాక్ కు బలవక తప్పదని అన్నారు. ఏదైనా ప్రాణహాని జరిగితేనే అధికారులు స్పందిస్తారా అని మండిపడ్డారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో మా గ్రామానికి ప్రమాదం తప్పదని అన్నారు. దౌలత్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి మా తండాకి ఎన్నికల సమయంలో ఓట్ల కోసం లీడర్లు వస్తారే తప్ప ఏదైనా సమస్య అంటే పట్టించుకోవడానికి ఏ ఒక్క నాథుడు కూడా రాదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు, విద్యుత్ అధికారులు స్పందించి గ్రామాన్ని సందర్శించి తక్షణమే మా గ్రామంలో కరెంటు పోల్లు, తీగలపై దృష్టి సారించి తగిన ఏర్పాట్లు చేయాలని వేడుకున్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు

**శ్రీనివాస్ రెడ్డి-నిత్యావసరాలు అందించి ఆర్థిక సహాయం అందించిన శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి జులై 7 ప్రజా జ్యోతి:**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరామాపురం గ్రామంలోమారుపల్లి రామ్ రెడ్డి తండ్రి మారుపల్లి గోపాల్ రెడ్డి ఇటీవల మరణించగా, సోమవారం వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మైలారం గ్రామంలో తళ్ల వెంకట్ రెడ్డి తల్లి సుగుణమ్మ మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను, రాయపర్తి మండల కేంద్రంలో ఎనగందుల ఉప్పలయ్య కుటుంబ సభ్యులను, కాట్ర పెల్లి గ్రామంలోగుమ్మడి రాజు శీను భార్య నాగలక్ష్మి రోడ్డు ప్రమాదంలో గాయపడగ ఆమె ఆరోగ్య పరిస్థితిని, అడిగి తెలుసుకునిఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబి పరుపటి శ్రీనివాస్ రెడ్డిమరియు రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ య ూ న ి య న్ ఉ పా ధ్య క్షు లు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గారె నర్సయ్య, నాగపూరి సోమయ్య ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్,మండల పార్టీ నాయకులు పెద్దగోళ్ళ రాజ్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, కుంట రాంబాబు, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, చందు లక్ష్మన్, గారె నరేష్ స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ చెదుపాక కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు జగన్, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 7 (ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరించారు. జిల్లా ఇన్చార్జి రుద్రారపు రామచందర్ కేక్ కట్ చేసి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ సాధించి సామాజిక ఉద్యమాలు ద్వారా సకల జనులకు మేలు చేశారని ఆరోగ్యశ్రీ పథకం వికలాంగులు వితంతువులు గుండె జబ్బు పిల్లల కోసం ఇలా సమాజానికి సేవ చేయడం సమాజం అండగా ఉండడం ద్వారా వర్గీకరణ సాధించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దండోరా ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి సన్మానం చేయడం జరిగిందని అదేవిధంగా ఆయా గ్రామాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు జెండా ఎగరవేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోట రాజబాపు, ప్యాక్స్ చైర్మన్ తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు కటకం అశోక్, మైనార్టీ బ్లాక్ ప్రెసిడెంట్ అశ్రఫ్, టిఆర్ఎస్ నాయకులు ఆన్కారి ప్రకాష్, టిఆర్ఎస్ యూత్ నాయకులు కూర తోట రాకేష్, ముదిరాజ్ సంగం మండల అధ్యక్షులు గద్దం స్వామి, రజక సంఘం నాయకులు చెన్నూరు వెంకటయ్య, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆమీన్, నేతకాని నాయకులు ప్రేమానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామారావు, మండల ఆర్ ఎం పి నాయకులు అబీబ్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా.

**పరకాల, జూలై 07, (ప్రజా జ్యోతి) :**



కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాదపడుతూ ప్రయివేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న పరకాల మండలం నాగారం గ్రామ వాస్తవ్యులు,పరకాల సొసైటీ చైర్మన్ గుండెబోయిన నాగయ్యను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. అదేవిధంగా పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు చేరుపెల్లి శంకర్ తల్లి శంకరమ్మ మరణించగా ఆమె పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసిన రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూలై 07, (ప్రజా జ్యోతి):**
కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం సందర్భంగా సోమవారం రోజున హనుమకొండ జిల్లాకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణు దేవ్ వర్మను హనుమకొండ లోని నిట్ అబ్దుల్ కలాం గెస్ట్ హౌస్ లో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ. వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణు గోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, చెన్నమనేని జయశ్రీ, బిళ్ళ రమణా రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి గవర్నర్ గారికి శాలువా, మెమెంటో హనుమకొండ రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల సమాచారంను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ తెలంగాణ రెడ్ క్రాస్ లోని అన్ని జిల్లాలో హనుమకొండ సేవా కార్యక్రమాలలో ముందుందని అభినందించారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**భూమి పూజలో ఏఎంసీ చైర్మన్ రాజిరెడ్డి**

**పరకాల, జూలై 07, (ప్రజా జ్యోతి) :**



పరకాల పట్టణ మున్సిపాలిటీ పరిధిలో రెండోవార్డ్ కు చెందినటువంటి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బొమ్మకంటి రుద్రమదేవి–చంద్రమౌళి ఇల్లు మంజూరు కావడం జరిగింది. ముఖ్య అతిథిగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి రెండో వార్డులో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేసి, కొబ్బరికాయ కొట్టి ఇల్లు నిర్మాణం కోసం ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల కట్టుకుని బాగుపడాలని అర్హులైన వారికి ఇండ్లను మంజూరు చేసి వారిని ఆదుకునే రీతిలో ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి – చంద్రమౌళి, హనుమకొండ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్, కాంగ్రెస్ నాయకులు మచ్చ సుమన్, పోరండ్ల వేణు, బొచ్చు మోహన్, బొచ్చు జెమిని, దావు పరమేశ్వర్ వార్డ్ ఆఫీసర్ కృష్ణంరాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మడికొండ కవిత చంగల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో గులాబీ జెండా ఎగురేస్తాం

**- కాంగ్రెస్ పార్టీ అన్యాయాలే.. బిఆర్ఎస్ పార్టీ కి ప్రచారహస్త్రాలు...**

**- కాంగ్రెస్ పార్టీపై ప్రజల ఆక్రోశాన్ని ఎన్నికల్లో చూపెట్టాలి..**

**- తూరకల సోమారం ఎంపీటీసీ ఎన్నికల ఇంచార్జ్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు**

**పర్వతగిరి, జూలై 07 (ప్రజాజ్యోతి):** త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త శక్తివంతన లేకుండా అత్యధిక స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా సమిష్టిగా పనిచేసి ఎన్నికల్లో విజయం సాధించి అధికార కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని మాజీ ఎంపిటిసి, తూరకల సోమారం ఎంపీటీసీ పరిధి పార్టీ ఎన్నికల ఇంచార్జ్ మాడుగుల రాజు అన్నారు. మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం మండలం లోని తూరకల సోమారం ఎంపీటీసీ పరిధిలోని జామాల్ పురం,గోరుగుట్ట తండా గ్రామాల్లో సోమవారం రోజు ఆయా గ్రామ పార్టీ అధ్యక్షుల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల ఇంచార్జి మాడుగుల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం ఏర్పడ్డ 18 నెలల కాలంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని సంక్షేమ పథకాలు అందించకుండా పాలన గాడి తప్పిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ మేనిఫెస్టోలో లేకున్నా రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధువేసి ఆక్కునా ఆదుకున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. పంటకు పంటకు మధ్యలో రెండు పంటలకు సకాలంలో పెట్టుబడి సాయం ఎకరాకు రూ.5000 అందించిన రైతు ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి రైతు భరోసా ఎకరాకు రూ.15000 ఇస్తానని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక.. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్లమెంట్ ఎన్నికలకు ముందు అరకొరగా ఎకరాకు రూ. 5000 ఇచ్చి చేతులు దులుపుకుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఖరీఫ్, రబీ కాలానికి రైతు భరోసా ఎగ్గొట్టి రూ.7500 నుండి రూ. 6000 కుదించిందని అన్నారు. మళ్లీ స్థానిక సంస్థలు రాగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల స్టంట్ స్టార్ట్ చేసిందని ఎన్నికల దురుద్దేశంతోనే రైతు భరోసా వేస్తున్నారని రైతులు, ప్రజలు గమనించాలని కోరారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుకు ఎకరాకు ఇప్పటివరకు బాకీపడ్డ 19 వేల రూపాయలు భాజప్తగా చెల్లించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పంట.. పంటకు, నాట్ల.. నాట్లకు మధ్య రైతుబంధువేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లకు.. ఓట్లకు మధ్య రైతు భరోసా చేయడం వాళ్లకే చెందుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలలో ఏ ఒక్కటి అమలు చేయక పోవడంతో చేసిన వాటిని అసంతృప్తిగా చేస్తుందని అన్నారు. అధికార పార్టీ నాయకులను గ్రామాల్లో ప్రజలు రైతులు తిరగనిచ్చే పరిస్థితులు లేకనే ఎన్నికల్లో పోవడం కోసం గత్యంతరం లేకనే రైతుబంధు డ్రామా, రాజీవ్ యువ వికాసం డ్రామా, ఇందిరమ్మ ఇండ్ల డ్రామాలు ముందు వేసుకుని ఆడుతున్నారని అన్నారు. రుణమాఫీ అని చెప్పి నేటికీ మండలంలో కనీసం 40 శాతం పూర్తి చేయలేని చేతకాని



ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. పంట రుణాలు ఎత్తుకున్న రైతులకు రెండు లక్షల పైన డబ్బులు ఎత్తుకున్న వారితో తిరిగి డబ్బులు కట్టించుకుని వారి ముఖం చాటేశారని రైతుల ఉసురు తాకుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలు ఇచ్చిన మాట ప్రకారం కౌలు రైతులకు బాకీ పడ్డ రైతు భరోసా అందించకుంటే మీ చెంచాలను రైతులు గ్రామాల్లో తిరుగనిచ్చే పరిస్థితి ఉండదని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద కూలీలకు సంవత్సరానికి 12000 ఇస్తానన్న హామీ నీటి మూటలేనా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి రైతు ఒక్కంటి ఎకరాకు రూ. 19000, కూలీలకు భరోసా కింద రూ.24000 బాకీలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సన్న వడ్లకు బోనస్ బోగస్ మాటలేనా..అని అన్నారు. యాసంగి పంటకాలం అయిపోయిన నేటికి కొంతమంది రైతులకు ఖాతాల్లో డబ్బులు జమ చేయించలేని చేతకానితనం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. గ్రామాల్లో తిరిగే అధికార పార్టీ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఏం అయ్యాయని బేషరతుగా నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను గులాబీ కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించి చైతన్యపరిచి త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పర్వతగిరి మండలం నుండి సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి పూర్తిగా కైవసం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జులు సూర రమేష్, మేకిరి మల్లిఖార్జున్, ఏ ఎమ్ సి మాజీ డైరక్టర్ బోయనపెల్లి యుగేందర్ రావు, మాజీ సర్పంచ్ లు బానోత్ వెంకన్న, ఏర్పుల శ్రీనివాస్, పిడుగు సాయిలు బి అర్ ఎస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్నం లక్ష్మినారాయణ, కొల్లురి రవి, బానోత్ దేవేందర్ యూత్ మండల అధ్యక్షులు బూర శ్యామ్, సీనియర్ నాయకులు జంగిలి బాబు, మదుమంచి సురేష్, రాపాక ప్రభాకర్, డెక్క అశోక్, బానొత్ మోహన్, గుగులోత్ శ్రీనివాస్, అజ్మీర దేవేందర్, గోదారి వీరన్న, దుడ్డు మహేందర్, తోపుచర్ల సంపత్ రావు, సోషల్ మీడియా నాయకులు ఏస్ డి హర్షద్ బాబా, రాపాక మధు,గోపరజు హరిష్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ కు ఘన స్వాగతం పలికిన మేయర్, ఎమ్మెల్యే, కలెక్టర్లు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూలై 07, (ప్రజా జ్యోతి):** వరంగల్ ఎన్ఐటి కి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, టీజీఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కుడా ఛైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవ వేడుకలకు రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయాల చాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ వరంగల్ ఎన్ఐటీకి చేరుకోగా ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు స్వాగతం పలికిన వారిలో వరంగల్ ఎన్ఐటి డైరెక్టర్ బిద్యాధర్ సూబుది, వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఈవీ. శ్రీనివాస్ రావు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, ఇతర అధికారులు ఉన్నారు.






# శ్రీవాణి మృతి ప్రభుత్వ హత్యే...

**సంతాపసభలో డా.ఆర్.ఎస్.ప్రవీణ్ ,మాజీ ఎమ్మెల్యే చల్లా..**



**పరకాల, జూలై 07, (ప్రజా జ్యోతి) :** పరకాల మండలం మల్లక్కపేట శివారులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకొని బలవన్మరణం చెందిన ఏకు శ్రీవాణి సంస్మరణ సభ వరంగల్ ఉమ్మడి జిల్లా స్వేరోస్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన స్వేరో పలకరింపు, సంతాప సభలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. పరకాల బస్టాండ్ కూడలి నుండి ర్యాలీతో ఏకు శ్రీవాణి నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం శ్రీవాణి మృతి ప్రభుత్వ హత్యే అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అంబేద్కర్ సెంటర్ చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. మొదటగా మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి తదుపరి శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపసభను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్వేరోస్ నాయకులు, నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

